



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 3 మే 2025 - పేజీలు 8

భారత ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అమరావతి రాజధాని పునః నిర్మాణ పనులను వెలగపూడి నుండి ప్రారంభించారు. సుమారు రూ. 40 వేల కోట్లతో ప్రారంభించనున్న పనులకు సభా వేదిక పైనుండి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెదేపా, జనసేన తో తాము జతకట్టి కూటమిగా ఏర్పడి గెలిచిన తర్వాత ఈ 10 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఎలా సహకరించిందో చక్కగా వివరించారు. రహదారులు, రైల్వే లైను, వందే భారత్ ఎక్స్ప్రెస్ ను, సుమారు 70 రైల్వేస్టేషన్లో ఆధునీకరణను కేంద్రం ఏపీలో చేపట్టినట్టు చెప్పారు. అమరావతి మహానగర నిర్మాణానికి తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు.. మనమందరం కలిసి అమరావతిని పునరుద్ధరిద్దాం... అంటూ ప్రసంగించారు. చంద్రబాబు ను విజనరీ, టెక్నాలజీ ఉన్న నేతగా అభివర్ణించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబును చూసి ఫాలో అయ్యానని మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. బాబు టెక్నాలజీ, పనితీరు అవసరమని చెప్పారు. కూటమి ప్రభుత్వం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతి రాజధానిని మూడేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని, రాజధాని ప్రాంతాన్ని గత ప్రభుత్వం ఎలా విధ్వంసం చేసిందో చెప్పారు. కూటమి నేతలు ఆశించిన మేరకు సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. మంచినీరు, భోజనం వసతులు కల్పించారు. రానున్న మూడేళ్లలో అమరావతి మహానగరం దేదీప్యమానంగా భాసిల్లుతుందని ఆకాంక్షించారు...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో









# అల వైకుంఠం... అమరావతి

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అమరావతి నగర నిర్మాణానికి ప్రధాని శుక్రవారం సాయంత్రం వెలగపూడి సచివాలయం వద్ద శంకుస్థాపన చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది ప్రజలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. అధికార కూటమి ప్రభుత్వం సుమారు రూ. 48 వేల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణ అందులో ఒక శ్రీకారం చుట్టింది. పనులను ప్రారంభించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభసంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలైందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ప్రధాని.. "దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు.

**చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు..**

"టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది" అన్నారు.

**పవన్ జీ.. ఇది మనమే చేయాలి..**

'ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నాం. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాది వేయబోతోంది. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు

మిగతా 3వ పేజీలో

- మహానగర నిర్మాణానికి సహకరిస్తాం
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడి
- అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన
- లక్షలాదిగా తరలివచ్చిన ప్రజానీకం
- 49 వేల కోట్లతో అభివృద్ధి పనులు
- ఏపీ కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలు:
- అమరావతి ఒక మహానగరం కాదు శక్తి
- ఏపీలో 70 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం
- నూతన టెక్నాలజీతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను ఆంధ్రాలో నడుపుతున్నాం







# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతనం కమిటీ నిర్మాణం

## - నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి చిరుగూరి నాగరాజు

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం. మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ పోరాటం మందకృష్ణ మాదిగ తమ రక్త మాంసాలను ఉడికించి మాదిగ జాతి భవిష్యత్ తరాలకు చిరుకానుకగా మిగిలాడు ఎమ్మార్పీఎస్ చిరుగూరి నాగ రాజు మాదిగ నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి పాల్గొని మాట్లాడుతూ,మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని అన్నారు.నరసరావుపేట, ఇస్సపాలెం గ్రామంలో, ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎం ర్ పి స్ ఎం స్ పి , ఆ గ్రామ సీనియర్ నాయకులు కుమ్మరి గుంట లింగయ్య మాదిగ గారి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.మిఠాయిలు ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న , ఎమ్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు దాసరి నాగయ్య మాదిగ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ “మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని దాసరి నాగయ్య మాదిగ అన్నారు. మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు. పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాములు మాదిగ నాయకులు హాజరై మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా



ఎమ్మార్పీ ఎస్ కార్యకర్తలు నాయకులు కమిట్మెంట్ కాన్సెప్ట్ తో జాతి విముక్తి చేయడమే లక్ష్యంగా అలుపెరుగని పోరాటాలు నిత్యం ఉద్యమించరు కనుకనే అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశం నాయకత్వంలో ప్రభుత్వాల మెడలు వంచి 30 సంవత్సరాలుగా నిత్యం పోరాటాలు కొనసాగించామని ఎం ఎస్ పి సీనియర్ నాయకులు రాములు మాదిగ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది చిరుగూరి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజక వర్గం ఇన్చార్జి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు వివిధ విద్యార్థి సంఘ నాయకులకు ప్రజాస్వామిక వాదులకు మద్దతు పలికిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతనంగా కమిటీని నిర్మాణం ఎన్నుకున్నవారు రామచంద్రపు బాలరాజు మాదిగ, ఇస్సపాలెం గ్రామ అధ్యక్షులు,, పోగులూరి జగన్నాథం మాదిగ గ్రామ ఉపాధ్యక్షులు, కాల్వ నరసయ్య మాదిగ గ్రామ అధికారి ప్రతినిధి, రామచంద్రపురం రాంబాబు మాదిగ గ్రామ కార్యదర్శి ఆలూరి లక్ష్మయ్య మాదిగ గ్రామ కార్యదర్శి కుర్రోటి అంజిబాబు మాదిగ, నూనె మహేష్ మాదిగ దుగ్గిపల్లి నాగయ్య, గుడిమెట్ల బాలస్వామి మాదిగ చల్లగుల్ల చిన్న నాగయ్య మాదిగ, గద్దల సుబ్బారావు మాదిగ, దున్న ముసలయ్య, మాదిగ దంతం దాసు మాదిగ కొర్రపాటి చిన్న నాగరాజు మాదిగ, గుడిమెట్ల బాలస్వామి మాదిగ, ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానికి రాకతో ఆంధ్రకు వెలుగు రేఖలు

## - రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇవ్వడం రాష్ట్ర అభివృద్ధికి మార్గం సుగమనం అయ్యిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, అదేవిధంగా వివిధ అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలపటం ఇది కూటమి ప్రభుత్వ విజయ అన్నారు .అదే విధంగా నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు ఏర్పాటు చేస్తానని తెలిపారు అన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను ప్రధాని ప్రశంసించారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రధాని పిలుపు ఇవ్వటం సంతోషదాయకం అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్ర రాష్ట్రానికి అన్ని విధాల ప్రధాని మోదీ సహకరిస్తానని చెప్పటం రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి చిహ్నం అన్నారు. ప్రధాని ప్రకటనతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పయనిస్తుంది అన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణ పనులు పునః ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

# కిషోర్ వికాసం బాలికలకు శిక్షణ



వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో మే 25 నుండి జూన్ 10వ తారీఖు వరకు సమ్మర్ స్పెషల్ ఏవేర్నెస్ క్యాంప్స్ కిశోర వికాసం జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకొని లక్ష్యాలను నిర్ధారించుకోవడం శుక్రవారం విటమరాజు పల్లి అంగన్వాడి కేంద్రం నందు కిషోర్ వికాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం 11 నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న బాలికలకు ఆరోగ్యం సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ ఏసవి సెలవుల్లో భాగంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిషోరి వికాసం పేరిట అవగాహన శిబిరాలను ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి గ్రామాల వారిగా కమిటీ నియమించి ఎమ్మెస్ కే మరియు ఏ డబ్ల్యు టి లు కి బాధ్యతలు అప్పగించినామని వీరికి డిఆర్డిఏ మరియు మెప్మా ఏఎన్ఎం భాషలతో బాలికల భవితకు ఈ కార్యక్రమం చాలా ఉపయోగ పడుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.అనురాధ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.నాగరాజు కుమారి మాట్లాడుతూ విజ్ఞానం మరియు వివేకం తో కూడిన కార్యక్రమాలు విద్యా క్రీడలు చట్టాలపై అవగాహన ఆడపిల్లలకి అవసరమైన యోగ వ్యాయామం బాల్యవివాహాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది దీనికి పంచాయతీ కార్యదర్శులు ఇలాంటి కార్యక్రమాల వలన కిషోర్ బాలికలు చైతన్యవంతులు అవతారని వారి ఆరోగ్యం వారి కుటుంబం ఆరోగ్యం పై అవగాహన పెరిగి జాగ్రత్తగా ఉంటారని దీనివలన వారి భవిష్యత్తు జీవితంలో ఆత్మ ధైర్యంతో ముందడుగు వేయటానికి ఈ కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయి అని బాల్యవివాహాలు జరగకుండా విద్య పరంగా ఎదగటానికి దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గస్య బేగం అంగనవాడి కార్యకర్తలు ఎ. ప్రభావతి, ఎ. ఆదిలక్ష్మి, వై. రాజ్యలక్ష్మి,ఆషా, బి. కోటేశ్వరమ్మ, విఒఎ, ఎం. నాగమల్లేశ్వరి, కిషోరి బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన్నారు.

### పల్నాడు జిల్లాలో పనిచేస్తున్న జయరాజ్ కానిస్టేబుల్ హైదరాబాదులో

# గుండె పోటుతో మృతి



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

నాదేండ్ల పోలీస్ స్టేషన్లో గత ఏడాదిగా పని చేస్తున్న జయరాజ్ అనే కానిస్టేబుల్ గుండె పోటుతో మృతి చెందాడు.జయరాజ్ వయస్సు 44సంవత్సరాలు ఇతనికి భార్య ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. చీరాల పట్టణానికి చెందిన జయరాజ్ కానిస్టేబుల్, వృత్తి రీత్యా నాదేండ్ల పోలీస్ స్టేషన్లో పని చేస్తున్నాడు. ఈ నెల 30వ తేది న రాత్రి చిలకలూరిపేట నుంచి హైదరాబాద్ బస్సులో వెళుతున్న సమయంలో ఒక్కసారిగా జయ రాజుకు గుండె నొప్పి రావడంతో తోటి ప్రయాణికులు అదే బస్సు లో హైదరాబాద్ ల్ బి నగర్ లోని కామినేని హాస్పిటల్లో చేర్చారు. డాక్టర్ లు వైద్యం చేసిన తీవ్రమైనా గుండె నొప్పి తో మే 1 వ తేదీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్ ఐ పుల్లారావు, తోటి సిబ్బంది దిగ్భ్రాంతి కు గురయ్యారు. జయరాజు మృతి కు సానుభూతి తెలిపారు.

# ఘనంగా డాక్టర్ కోడెల 77వ జయంతి వేడుకలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట పట్టణం ఏరియా హాస్పటల్ లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు 77వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, చీఫ్ విప్ జీవీ ఆంజినేయులు, నరస రావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కోడెల శివరాం, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మక్కెన మల్లికార్జున, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని సభకు బయలుదేరిన ఎమ్మెల్యే డా. అరవింద బాబు

నరసరావుపేట, మేజర్ న్యూస్:

నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు ఈ రోజు భరతప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా అమరావతి పునఃప్రారంభం మహోత్సవ సభకు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి బయలుదేరారు.



# అమరావతి రైతుల త్యాగం వెలకట్టలేనిది

## పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎటు వంటి స్వార్ధం లేకుండా అమరావతి రైతులు చేసిన త్యాగం వెలకట్టలేనిదని, అమరావతి కోసం ఎన్నో త్యాగాలు చేసిన రైతులందరికీ ధన్యవాదాలు అంటూ రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తన స్వాగతోపన్యాసంలో తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన అభివృద్ధి పనుల పున: ప్రారంభ సభలో ఆయన స్వాగతోపన్యాసం చేస్తూ పదేళ్ల క్రితం అమరావతి రాజధాని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగానే పురుడుపోసుకుందన్నారు. మళ్లీ తిరిగి పదేళ్ల తర్వాత అమరావతి పునఃప్రారంభం కూడా నరేంద్ర మోడీ చేతుల మీదుగానే జరుగుతుండటం ఎంతో అదృష్టం అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లోని 29,373 మంది రైతులు కేవలం 58 రోజుల్లోనే ఒక్కటంటే ఒక్క సమస్య కూడా లేకుండా 34వేల ఎకరాల భూమిని అమరావతి కోసం త్యాగం చేయడం దేశచరిత్రలోనే ప్రథమం అన్నారు. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానుల్లో అమరావతి ఒక రాజధానిగా నిర్మించాలనే లక్ష్యంతో 2014-19 లోనే 41 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించి, దాదాపు 9 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో గడిచిన ఐదేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. అధికారంలోకి వస్తే అమరావతిని పూర్తిచేస్తామని కూటమి పార్టీల తరపున ఎన్నికలకు ముందు చెప్పాడం జరిగిందని, ప్రధాన మంత్రి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని, తరతరాలు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తామన్నారు. ప్రజా రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి, వేదికపై ఉన్న అతిరథ మహారధులకు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజధాని రైతులకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అమరావతికి గుంటూరు నుంచి భారీగా తరలి వెళ్లిన ప్రజానీకం

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునః నిర్మాణం చరిత్రాత్మక ఘట్టానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గము నుండి వేలాది మంది ప్రజలు బస్సుల్లో బయల్దేరి వెళ్ళారు. తొలుత నల్ల చెరువు రోడ్డులో బస్సులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంబించారు. సుమారు 400 బస్సులో 25 వేల మంది ప్రజలతో 26 డివిజన్ల నుండి బయల్దేరీ వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన సమయంలో ప్రజలందరూ ఈ రాష్ట్రాన్ని గాడిన పెట్టే సత్తా ఉన్న నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని నమ్మి గెలిపించారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాజధానికి నిర్మాణానికి పూనుకొని సచివాలయం, అసెంబ్లీ, హై కోర్టు, సీడ్ యాక్సిస్ రోడ్లు, కేంద్ర విద్యా సంస్థలను తీసుకొచ్చి అభివృధి చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. ఒక దుర్మార్గుడు రాజధాని రైతులను అణగదొక్కి, రాజధానిని చంపేసే, కుట్రకు పాల్పడిన జగన్ రెడ్డిని ప్రజలు బంగాళఖాతంలో విసిరేశారన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి పునః నిర్మాణముకు రూ.50వేల కోట్లతో నరేంద్రమోదీ సహకారంతో రాబోయే 3 సంవత్సరాలలో పూర్తయ్యి ప్రపంచ ముందు సగర్వంగా నిలబడిపోతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి మరియు ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గర్వించదగ్గ ఘట్టం

## కేంద్రమంత్రి పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

"రాజధాని అమరావతి పునః ప్రారంభ కార్యక్రమంలో గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొనడం ఒక గొప్ప గౌరవంగా, గర్వించదగ్గ ఘట్టంగా భావిస్తున్నాను." అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అమరావతిలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విమానయాన రామ్మోహన్ నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ తదితరులతో కలిసి పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, ముఖ్యంగా గుంటూరు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. మోదీ మద్దతుతో, ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కళ్యాణ్ నిరంతర కృషితో, అమరావతి ప్రపంచస్థాయిలో నిలవబోతున్న ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతి లో జరిగిన ప్రజా రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవ భారీ బహిరంగ సభలో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెదేపా నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## పేరూరుపాడులో కిషోర్ వికాసం



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** కిషోర్ బాలికలు ప్రతి ఒక్క విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ వెల్లటూరు సెక్టర్ సూపర్వైజర్ పద్మజారాణి అన్నారు. మండలంలోని పేరూరుపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కిశోర వికాసం వేసవి క్యాంపులలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చిన్న వయస్సు లలో బాల్య వివాహాలు చేసుకోకుండా చక్కగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించిన ఆమె శుభ్రత పాటించడంతోపాటు ప్రతి ఒక్క విషయాలలో అవగాహన కలిగి ఉండాలని తెలిపిన ఆమె సమ్మర్ క్యాంపు లలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి. కుమారి, టి .ఆదిలక్ష్మి కుమారి, కళావతి,హనిమిభాయి, ఆశా వర్కర్ శివమ్మ , ఆయాలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## చిన్నారుల కోసం ఆధార్ ప్రత్యేకశిబిరాలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో ఆరేళ్ల లోపు పిల్లల కోసం ఈ నెల 5 నుంచి 8, 12వ తేదీ నుంచి 15 వరకు ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. చిన్నారుల బర్త్ సర్టిఫికెట్ తీసుకెళ్లి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు చేయించుకోవచ్చని వెల్లడించారు. జనన ధ్రువీకరణ పత్రం పొందిన 1.07 లక్షల మంది పిల్లలు ఆధార్ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఆధార్ తీసుకొని ఉంటే సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.

## ఎడ్ల బలప్రదర్శన పోటీలను తిలకించిన మంత్రి

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆశీస్సులతో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బల ప్రదర్శన కార్యక్రమంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని ఎడ్ల ప్రదర్శన పోటీ నిర్వాహకులను అభినందించారు. పోటీలను తిలకించారు. మాజీ రెవెన్యూ మంత్రి స్వర్గీయ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పేరుతో ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు.

## ప్రధానికి స్వాగతం పలికిన పంచుమర్తి అనురాధ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రధానికి స్వాగతం పలుకుతున్న మన ఆడపడుచు శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ సోదరి శ్రీమతి పంచుమర్తి అనురాధ.

# అల వైకుంఠం... 'అమరావతి'

(మొదటి పేజీ తరువాయి)

నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు" అన్నారు.'ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా అమరావతి ఎదుగుతుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

### కనెక్టివిటీకి కొత్త అధ్యాయం

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలైంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం". "వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీమాల్ అభివృద్ధి చేస్తున్నాం"

### విశాఖలో యోగా దేకు హాజరవుతా

"విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు.

### ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ : సీఎం చంద్రబాబు

ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.మోదీజీ.. ఉగ్రవాదంపై పోరులో మీకు అండగా ఉంటాం. అమరావతి పునఃప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ.. "ఇవాళ.. ఏపీ చరిత్రలో శాశ్వతంగా లిఖించదగిన రోజు. గతంలో మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు ఆగిపోయాయి. మళ్లీ మోదీ చేతుల మీదుగానే పునఃప్రారంభమవుతున్నాయి. గతంలో మోదీని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. ఇటీవల కలిసినప్పుడు చాలా గంభీరంగా ఉన్నారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో ఆయన ఉన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటాం. మోదీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మోదీజీ.. మేమంతా మీకు అండగా ఉన్నాం. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు.

### కులగణనపై మోదీ నిర్ణయం గొప్పది

"సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం" అని ప్రశంసించారు.

### వెంటిలేటర్ పైనుంచి బయటకు వచ్చాం..

"2024 ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా" అన్నారు.





### ఉద్యమకారులకు నా సెల్యూట్

అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారులందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడారు.

### దివిసీమ తుపానులా అమరావతిని వైకాపా తుడిచేసింది : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి.. లాఠీ దెబ్బలు తిన్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి పునఃనిర్మాణం సభలో ఆయన ప్రసంగించారు. గతంలో రైతులను కలిసినప్పుడు 'మా కన్నీళ్లు తుడిచేదెవరు' అని అడిగినట్లు గుర్తు చేసుకున్నారు. అమరావతి ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్ అని అభివర్ణించారు. దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారని కొనియాడారు. అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. "దివిసీమ తుపానులా గత ప్రభుత్వం అమరావతిని తుడిచేసింది. ధర్మయుద్ధంలో అమరావతి రైతులే విజయం సాధించారు. రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేం. వారి త్యాగాలకు జవాబుదారీగా ఉంటాం. రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటాం. రైతులు భూములు ఇవ్వడం మాత్రమే కాదు.. రాష్ట్రానికి భవిష్యత్‌నిచ్చారు. అమరావతి ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది. భవిష్యత్తులో మన విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లరు. అందరం కోరుకున్నట్లే చంద్రబాబు సీఎం అయ్యారు. ఆయన పాలనా దక్షతతో అమరావతిని అద్భుత రాజధానిగా తీర్చిదిద్దుతాం. అమరావతి రాష్ట్రానికే కాదు.. దేశానికే తలమానికంగా నిలుస్తుంది. అమరావతికి సహకరిస్తున్న మోదీకి ధన్యవాదాలు. భవానీ మాత మోదీని మరింత శక్తిమంతున్ని చేయాలి"అని పవన్ ఆకాంక్షించారు.

### వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను ఏమీ చేయలేరు: ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

ఒక్క పాకిస్థాన్ కాదు.. వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను ఏమీ చేయలేరని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారు" అన్నారు. "ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్‌స్టాపబుల్" అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి. శ్రద్ధాంజలి ఘటించారు.

### రాజధాని పునఃనిర్మాణ వేడుక.. నిండిపోయిన గ్యాలరీలు.

రాజధాని అమరావతి ప్రాంతంలో పండుగ శోభ నెలకొంది. రాజధాని పునఃనిర్మాణ వేడుకకు శుక్రవారం ఉదయం నుంచే అమరావతి ప్రాంత రైతులతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణం కోసం వెలగపూడి వచ్చిన సందర్భంగా శుక్రవారం రాజధాని అమరావతి ప్రాంతంలో పండుగ శోభ నెలకొంది. రాజధాని పునఃనిర్మాణ వేడుకకు శుక్రవారం ఉదయం నుంచే అమరావతి ప్రాంత రైతులతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే సభావేదిక వద్ద గ్యాలరీలన్నీ నిండిపోయాయి. తెదేపా, జనసేన, భాజపా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మరో కేంద్రమంత్రి మంత్రి వర్మ , తెలుగుదేశం, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు, రాష్ట్ర కేంద్ర మంత్రులు, ఎంపీలు, స్థానిక సంస్థల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వాహనాలతో అమరావతి ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా మంచినీరు, భోజన వసతులను ప్రభుత్వం తరపున ఏర్పాటు చేశారు,










# ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ కోడెల : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్:**

నవ్యాంధ్ర తొలి సభాపతి, మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలుగు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని పల్నాటి పులిగా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప వ్యక్తి అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కొనియాడారు. శివప్రసాద్ జయంతి సందర్భంగా నరసరావుపేట లింగంగుంట రోడ్డు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కోడెల శివ ప్రసాద్ రావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి పున: నిర్మాణం రోజున మహా నాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చెరగని ముద్ర వేసుకున్నారని, త్రాగునీరు, విశాలమైన





రోడ్లు, స్మశానవాటికలు, డ్రైనేజీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారన్నారు. కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దిన ఘనత కోడెలకే దక్కుతుందన్నారు. తెలుగు దేశం పార్టీలో, ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, ఆయన అందించిన సేవలను తెలుగు ప్రజలు మరువలేనన్నారు. కోడెల శివప్రసాదరావు ప్రాతినిధ్య వహించిన నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు.

మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, శివరాం, శాసన సభ్యులు అరవిందబాబు, మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవితకు కిశోర వికాసం : వెంకటలక్ష్మి



**మాచవరం, మేజర్ న్యూస్ :**

బాలికలే లక్ష్యంగా మోసాలు అధికమైయ్యాయి. ముఖ్యంగా ప్రేమ పేరుతో వంచన చేస్తున్నారు. గర్భిణీలను చేసి ఊడాయిస్తున్నారు. రాజీ పేరుతో బాల్యవివాహాలు జరిపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఉదాంతాలు అధికంగా వెలుగులోకి వస్తున్నాయి. ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కిషోరీ వికాసం పేరుతో కార్యక్రమాన్ని రూపొందించింది. విద్యా, నైపుణ్యం, ఎదుగుదల, పోటీ తత్వం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర 12 అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. పిడుగురాళ్ల ప్రాజెక్టు ఐ.సి.డి.ఎస్ పరిధిలో గల మాచవరం మండల కేంద్రమైన మాచవరంలో అంగన్వాడి సెంటర్లో శుక్రవారం బాలికల వికాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాచవరం మండలంలో విలేజ్, వార్డు లెవల్ కమిటీలు, ఫామ్ చేసి ఈ కమిటీల ద్వారా ప్రాజెక్టు పరిధిలో ఉన్న 11 టు 14 , 15 టు 18 వయసులో ఉన్నా బాలికలకు అవగాహన కార్యక్రమాలు శుక్రవారం నాడు వార్డు స్థాయిలో ప్రారంభించడం జరిగింది.

వార్డులలో ఉన్న పిల్లలను 20 మందిని ఒక గ్రూపుగా తయారుచేసి వారికి మే 2వ తేదీన నుండి జూన్ 10వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు అన్ని మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సత్యవతి, అంగన్వాడి కార్యకర్త దీవెన, ఆయా టి అంజమ్మ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండ సేవలు సమాజానికి ఎంతో అవసరం

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

బహుజన ఉద్యమనేత నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పుట్టినరోజువేడుకలు స్థానిక అరండల్ పేట నందు గల అమరావతి హౌస్‌లో శుక్రవారం బహుజన ప్రజాసంఘాలు ఘనంగా నిర్వహించారు. తాటికొండ నరసింహారావు 57వ పుట్టినరోజు సందర్భంగా కేకులు దృశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ నిజాయితీ గా నిస్వార్థంగా బీద వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం అలుపెరుగనిపోరాటం చేస్తూ నిరుపేదలకు బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత తాటికొండ కె దక్కుతుందని తెలిపారు. తాటికొండ పూర్తి ఆరోగ్యం తొ నిండు నూరేళ్లు ఆయుష్ తొ మరంత సమాజం కోసం పేదల కోసం మరన్ని సేవలు అందించాలని ఆశ్వీర్వదించిన వారిలో బహుజన మహాసభ కేంద్ర కార్యదర్శి జి. ఆర్ భగత్ సింగ్ బహుజన పొలిటికల్ సెంటర్ కోఆర్డినేటర్ మాల్యాద్రి,రజక జన సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాస్ రావు, చార్వకా యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ విలియమ్స్,వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓర్సు ప్రేమరాజు పూలే, అంబేద్కర్ పెరియార్ జాషువా పౌండెషన్ అధ్యక్షులు బత్తుల విల్సన్,జిల్లా నాయీబ్రాహ్మణ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గుంటుపల్లి అనిల్ కుమార్,సౌందర్య శాలల సంక్షేమ విభాగం గుంటూరు అర్బన్ సహాయ కార్యదర్శి నాగులవంచ రవీంద్ర, కార్యదర్శి జి.భాస్కర్ ఉపాధ్యక్షులు పి. శ్రీమన్నారాయణ, ఆర్ పి ఐ కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య, బిసి నాయకులు సిహెచ్ వాసు, ఎం ఆర్ పి ఎస్ నేత బత్తుల అనిల్,ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# సత్తెనపల్లి 2వ అదనపు సివిల్ జడ్జిగా సుజన్ కుమార్

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**

సత్తెనపల్లి రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా సుజన్ కుమార్ శుక్రవారం పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో ఉన్న రెండవ అదనపు సివిల్ జడ్జి న్యాయస్థానం లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనంతపురం లో జూనియర్ సివిల్ జడ్జి గా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీ లో భాగంగా సత్తెనపల్లికి వచ్చారు.

ఈ సందర్భంగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గం మొత్తం వెళ్లి న్యాయమూర్తికి పుష్ప గుచ్చం ఇచ్చి, అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



# అమరావతికి తరలి వెళ్లిన మండల కూటమి ప్రజలు

**మాచవరం, మేజర్ న్యూస్**

అమరావతిలో జరుగుతున్న రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమానికి మాచవరం మండలం నుండి సుమారు 13 బస్సులు, పలు వాహనాల ద్వారా తరలి వెళ్లడం జరిగిందని టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జిలు ఎడ్లపల్లి రామారావు యామా ని రామారావు అన్నారు. మండల కేంద్రమైన మాచవరం సచివాలయం వద్ద నుండి టిడిపి జనసేన బిజెపి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి వెలుగు డ్వాక్రా మహిళలు, మండల లోని టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి వెంగళరావు, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు, మాచవరం పంచాయతీ కార్యదర్శి కె .కోటేశ్వరరావు మండలంలోని వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు అమరావతి వెళ్లిన వారిలో ఉన్నారు.

## వినుకొండ నుండి భారీగా తరలిన ప్రజలు

**వినుకొండ, మేజర్ న్యూస్:**

అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి విన కొండ నియోజకవర్గం నుండి శుక్రవారం ప్రజలు భారీగా తరలి వెళ్లారు. పునః ప్రారంభోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేయుచున్న సందర్భంగా మోడీ సభను విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రజలు స్వచ్ఛందంగా భారీగా తరలి వెళ్లారు.

ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పిలుపుమేరకు వినుకొండ నియోజకవర్గం ఐదు మండలాల నుండి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున అమరావతికి తరలి వెళ్లారు. ప్రధాని మోడి సభకు ప్రభుత్వం వినుకొండ నియోజకవర్గానికి 107 బస్సులు ఏర్పాటు చేసినా ప్రజలు ఎక్కువమంది వెల్లెందుకు ఉత్సాహం చూపి స్వచ్ఛందంగా నియోజకవర్గం నుండి సుమారు 5000 మందికి పైగా వెళ్ళటం జరిగింది. ఆయా మండలాల నుంచి బస్సుల్లో బయలుదేరిన వారికి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

బస్సుల వద్దకే టిఫిన్, మజ్జిగ, తాగునీరు, భోజనం సౌకర్యాలను ఏర్పాటు చేశారు. తెలుగు జాతి గర్వించేలా, చరిత్రలో నిలిచిపోయేలా అమరావతి పునర్నిర్మాణ సభ జరుగుతుందని అందుకు ఉత్సాహంగా సభకు తరలి వెళుతున్నట్లు తెలిపారు.



వినుకొండ నుండి భారీగా తరలిన ప్రజలు

అమరావతి లో ప్రధాని సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు.

సత్తెనపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని ఫణిదం గ్రామం నుండి అమరావతి పున:ప్రారంభానికి ఆర్టీసీ బస్సులలో కూటమి నాయకులు శు క్రవారం భారీగా తరలి వెళ్లారు. అమరావతి పునః ప్రారంభానికి తరలి వెళు న్న ఆర్టీసీ బస్సు కు గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిమ్మగడ్డ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన వాహనాలలో మహిళలు, టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు భారీగా తరలి వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కే రహమాన్, గ్రామ నాయకులు కొర్నే శ్రీనివాసరావు, షేక్ ఆదం షఫీ, మదమంచి గోపి, కంబాల హరీష్, వలేటి అశోక్, షేక్ దరియావలి, నందిగం సురేష్, చల్ల గురువుల శ్రీరామ్ కుమార్, సచివాలయ సిబ్బంది శివశంకర్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



అమరావతి లో ప్రధాని సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు.



# కిషోర్ వికాసం వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ గుంటూరు అర్బన్ ప్రాజెక్ట్, వెస్ట్ 5 సెక్టార్ వేలంగిని నగర్ అంగన్వాడి కేంద్రం నందు ప్రభుత్వ ఆదేశానుసారం కిశోర వికాసం వేసవి సెలవల కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ వెస్ట్ 5 సూపర్వైజర్ ఎన్ఎస్. తబిత 139 సచివాలయం మహిళా పోలీస్ షేక్ గౌసియా,ఏఎన్ఎం జి. కృష్ణవేణి,వేలంగిని నగర అంగన్వాడీ కార్యకర్త దీప్తి మనోజ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఫెసిలిటేటర్ గా షేక్ గౌసియా ఉన్నారు. సూపర్వైజర్ తబితా మాట్లాడుతూ ప్రభుత్వం కిషోర్ బాలికలకు ఉపయోగకరంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం జూన్ 10 తేదీ వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, పర్సనల్ హైజీన్,కౌమార దశలో రక్తహీనత,ఆడపిల్లల పట్ల లింగ వివక్షత వీటన్నిటిపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఎ.ఎంఎస్.కే గౌసియా మాట్లాడుతూ కిషోర్ బాలికలకు హెల్ప్ లైన్ గురించి వివరించారు.బాల్య వివాహాల వలన జరిగే నష్టం గురించి తెలిపారు. ఏఎన్ఎం కృష్ణవేణి మాట్లాడుతూ పర్సనల్ హైజీన్ గురించి క్షుణ్ణంగా కిషోర్ బాలికలకు వివరించారు.అలాగే బాల్య వివాహాలు చేసుకోవడం వలన ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వేలంగిని నగర్ కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# కోడెల జయంతి కార్యక్రమం పాల్గొన్న మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యేలు

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి కోడెల శివప్రసాద్‌రావు 77వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పార్టీ నేతలు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నరసరావుపేట మండలం లింగంగుంట్ల ప్రభుత్వ వైద్యశాల నందు ఏర్పాటు చేసిన కోడెల శివప్రసాద్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు కృష్ణ దేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు రాష్ట్ర గ్రంథలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా



కపిలవాయి విజయకుమార్ పాల్గొని కోడెల విగ్రహాన్ని ఆవిష్కరించారు విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు నాయకులు కోడెల చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులను అభినందించారు అనంతరం కోడెల శివప్రసాద్ రావు జయంతి సందర్భంగా అల్లూరివారిపాలెం గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొని కోడెలలు నివాళులర్పించారు.

### ఈ ఏడదైనా నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు చివరి భూములకు

# సాగునీరు అందించండి మహాప్రభో

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ ..



నరసరావుపేట మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా నర్సరావుపేట సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూగత ప్రభుత్వం కుడి కాలువ పూడికలు తీయించకపోవడం. చెట్లను పీకించకుండా సెటర్లు. పగిలిపోయిన చోట పెట్టకపోవడంతో చివరి భూములకు నీళ్లు రాక పొలాలు ఎండిపోయిన పరిస్థితులు ఎన్నోసార్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల పక్షాన అర్జీలు ఇచ్చినప్పటికీ లాభం లేకుండా పోయింది బాగా వర్షాలు పడ్డప్పుడు రైతులకు అందాల్సిన నీళ్లు సముద్రం పాలైన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి ఈ ఏడాదైనా కాలువలు రిపేరు చేయించి చివరి భూములకు నీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల పక్షాన ప్రభుత్వానికివిజ్ఞప్తి చేయటం జరుగుతుంది ఈ సమావేశంలో ఏఐటిసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బాలికల భవితకు కిసోరి వికాసం కార్యక్రమం



పిడుగురాళ్ల,మేజర్ న్యూస్: బాలికలే లక్ష్యంగా మోసాలు అధికమైయ్యాయి. ముఖ్యంగా ప్రేమ పేరుతో వంచన చేస్తున్నారని. గర్భిణీలను చేసి ఊడాయిస్తున్నారని. రాజీ పేరుతో బాల్యవివాహాలు జరిపిస్తున్నారని. ఇటీవల కాలంలో ఇలాంటి ఉదాంతాలు అధికంగా వెలుగులోకి వస్తున్నాయని ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ సిడిపిఓ మాట్లాడుతూ.. బాలికలకు ఎదురయ్యే సమస్యలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కిషోరీ వికాసం పేరుతో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. విద్యా, నైపుణ్యం, ఎదుగుదల, పోటీ తత్వం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర పన్నెండు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. పిడుగురాళ్ల ప్రాజెక్టు ఐ.సి.డి.ఎస్ పరిధిలో గల పిడుగురాళ్ల మండలం, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, మాచవరం మండలంలో విలేజ్ , వార్డు లెవల్ కమిటీలు, ఫామ్ చేసి ఈ కమిటీల ద్వారా ప్రాజెక్టు పరిధిలో ఉన్న పదకొండు నుండి 14 నుండి 18 వయసులో ఉన్నా బాలికలకు అవగాహన కార్యక్రమాలు ఈనెల శుక్రవారం నాడు వార్డు స్థాయిలో ప్రారంభించడం జరిగింది. వార్డులలో ఉన్న పిల్లలను ఇరవై మందిని ఒక గ్రూపుగా తయారుచేసి వారికి ఈనెల రొండువ తేదీన నుండి జూన్ పదోవ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడునని. ఈ కార్యక్రమాలు అన్ని మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడునని ఐ.సి.డి ఎస్. సిడిపిఓ తెలిపారు...

## డా. కోడెల శివప్రసాద్‌కి దేశం నాయకుల నివాళులు..



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**

నవ్యంధ్రప్రదేశ్ తొలి శాసన శభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు 77వ జయంతి సందర్భంగా, సత్తెనపల్లి తాలూకా సెంటర్ లోని కోడెల విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 5 వ వార్డు లో పార్టీ నాయకుడు షేక్ లాలు ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. తరువాత కోడెల ఇంటి వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల అభిమానులు నివాళులు అర్పించారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘనంగా అభిషేకాలు. .



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల. మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు ఆలయంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు ఘనంగా మహొత్సవాలను నిర్వహించనున్నారు .దీనిలో భాగంగా అమ్మవారి శిఖర జీవద్వజ పున ప్రతిష్ట నూతన రాజగోపాల శిఖర కలశ ప్రతిష్ట మహా కుంభాభిషేకాలు జరుగునున్నాయి. శుక్రవారం అమ్మవారి సన్నిధిలో ఉదయం అర్చకులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ వేద స్వస్తి పూర్వకముగా యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్య ఆవాచనం పంచగవ్య పూజ ప్రాసన రిత్విక్వ రణము, దీక్షలు అఖండ దీపస్థాపనము పంచామృతాభిషేకాలు గోపూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆవుపాలతో భక్తులు విగ్రహాలకు అభిషేకాలు జరిపారు. సాయంత్రం అంకురారూపనము, త్రిశూల మంట.పార్చన అగ్ని ప్రతిష్టాపన , హొమములు ధ్వజారోహణము, బలిహరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు .వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీల్ కుమార్. ట్రస్ట్ దేవాభక్తుని రంగ ప్రసాద్ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లు



నరసరావుపేట మేజర్ న్యూస్:

తల్లీ బిడ్డల రక్షణ, భద్రతకు భరోసానిస్తూ ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవం కోసం వచ్చే పేద గర్భిణీ లను, ప్రసవానంతరం బాలింతలను జాగ్రత్తగా వారి ఇంటికి చేర్చే 102 తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేట కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. సాంబశివరావు మాట్లాడుతూ నెలలు నిండిన గర్భిణులను కాన్పుకు ఇంటి నుండి తల్లి బిడ్డ వాహనంలో తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చడం అనంతరం తల్లి బిడ్డను క్షేమంగా ఇంటికి చేరుస్తున్నామన్నారు. 7 ఏళ్ళ నుండి తాము పని చేస్తున్న అరబిందో సంస్థ రూ 8800/- మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని సంస్థ చెల్లించాల్సిన పిఎఫ్ వాటాను కూడా డ్రైవర్ల వేతనాల నుండి మినహాయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ డ్రైవర్లను ఆప్కాస్ లో చేర్చి కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

సిఐటియు నరసరావుపేట మండల కార్యదర్శి షేక్ సిలార్ వసూల్ మాట్లాడుతూ ఆస్పత్రులలో జరిగే ప్రతి ప్రసవానికి సంబంధించిన వివరాలు మాతృ, శిశు సంరక్షణ పోర్టల్లో నమోదయిన వివరాలు ద్వారా బాలింతలను క్షేమంగా ఇంటికి తరలిస్తారని బాలింతను వాహనంలో ఎక్కించుకున్నప్పుడు, ఆమెను ఇంటి దగ్గర దించాక ఈ యాప్లో డ్రైవర్ ఫొటో అప్లోడ్ చేసే క్రమంలో యాప్ సక్రమంగా పని చేయక డ్రైవర్లు పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు.వారాంతపు, పండుగ శెలవులు,ఇంక్రిమెంట్లు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర సౌకర్యాలు చట్ట ప్రకారం అమలు చేయాలన్నారు. సిబ్బందిని ఏజెన్సీ ద్వారా నియమించినా ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలో పని చేస్తున్నట్లు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అరబిందో యాజమాన్యం మారుతున్న నేపథ్యంలో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఔట్సోర్సింగ్ డ్రైవర్ల వేతనం రూ 18,500/-లు చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సంస్థ చెల్లించాలని, సెల్ఫోన్ ఇవ్వాలని , సెల్ఫోన్ రీచార్జి చెల్లించాలని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలకు అదనంగా చేస్తున్న హైరిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్, సివియర్ ఎనిమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ సేవలకు అదనపు వేతనం చెల్లించాలని, ప్రమాదంలో గాయపడితే ఆరోగ్య బీమా, ఎక్స్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు, రూ 7లక్షల ఎక్స్రేషియా,మట్టి ఖర్చులు, 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. వాహనాల మరమత్తులు చేపట్టాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వాహన రిపేర్లను యాజమాన్యమే భరించాలన్నారు. వాహనాల సంఖ్యను బట్టి అదనపు, బఫర్ సిబ్బందిని నియమించాలన్నారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

## అమరావతి సభ దృశ్యమాలిక








# ఊరికో కోటేశ్వరరావు మాస్టారుంటే ఎంత ఉపకార మో..!






- ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో ర్యాంకుల పంట
- కోటేశ్వరరావుకు అభినందనల వెల్లువ
- ప్రతి ఏటా 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో మాదినపాడు స్కూల్ ఘనత

**దాచేపల్లి ,మేజర్ న్యూస్** : మాదినపాడు చిన్న గ్రామం.. ఈ గ్రామంలో చదువుకుంటున్న చిన్నారులు ఎంతోమంది ఉన్నారు.. మట్టిలో నుంచి మాణిక్యాలను బయటకు తీయొచ్చు అని ఆ గ్రామంలోని పాఠశాలలో పనిచేసే ఒక మాస్టారు గ్రహించారు.. చదువు పట్ల విద్యార్థులకున్న ఆసక్తిని గ్రహించి పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా వారి మెదడుకు చక్కగా సాన పెట్టారు.. ఊరందరూ మెచ్చేలా ఆ విద్యార్థులకు మంచి ఫలితాలు అందించారు. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయుడికి గ్రామస్తుల నుండి ప్రశంసలు దక్కాయి.. ఆయనే మాదిపాడు గ్రామానికి చెందిన మాస్టారు కోటేశ్వరరావు... దాచేపల్లి మండలం మాదినపాడు గ్రామ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు చింత క్రింద వెంకట కోటేశ్వరరావు కు బాగా చదువుకునే జ్ఞాపక శక్తి ఉన్న చిన్నారులకు చదువులో మెళుకువలు నేర్పటంలో మంచి దిట్ట గా పేరుంది. గత ఏప్రిల్ నెల 21వ తేదీన ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహించింది. ఇందులో భాగంగా మాదినపాడు గ్రామానికి చెందిన విద్యార్థులకు ఆయన ప్రత్యేక శ్రద్ధతో ప్రవేశ పరీక్షకు వెళ్లే విద్యార్థులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో. మాదినపాడు ప్రాథమిక పాఠశాల. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మండల ప్రతిష్టని ఇనుమడింపజేశారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన టీ కార్తిక 89 మార్కులు సాధించి మండల స్థాయి ప్రధమ ర్యాంకును కైవసం చేసుకోగా, ఇదే పాఠశాలకు చెందిన వి. నందితా రెడ్డి 86 మార్కులతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఈ పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు హాజరు కాగా వీరంతా మంచి మార్కు మార్కులతో పాటు, మండల స్థాయి ర్యాంకులు సాధించడంతో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు గ్రామస్తులు అభినందిస్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఏపీ మోడల్ స్కూల్ నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మాదినపాడు ప్రాథమిక పాఠశాల చెందిన సుమారు 15 మందికి తగ్గకుండా విద్యార్థులు. మోడల్ స్కూల్‌కి అర్హత సాధించటం విశేషం. ఇంతటి ఘన విజయాలు సాధించడానికి ప్రధాన కారణం ఆ పాఠశాలలో పనిచేస్తున్న కోటేశ్వరరావు మాస్టారుకే దక్కుతుందని గ్రామస్తులు అంటున్నారు. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పఠనా అంచనా వేయటంలో కోటేశ్వరరావు మాస్టారు సఫలీకృతులు అవుతున్నారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రతి ఏటా నిర్వహించే ప్రవేశ పరీక్షను దృష్టిలో పెట్టుకుని ప్రతి పాఠ్యాంశంలో విద్యార్థులు పట్టు సాధించేలా ఆయన సబ్జెక్టులపై శిక్షణ ఇవ్వడం వల్లే ఆ పాఠశాల ఇలాంటి మంచి ఫలితాలను. సాధిస్తూ పాఠశాల ప్రతిష్టను పెంచుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు తర్ఫీదీస్తున్న కోటేశ్వరరావు మాస్టారును ఆ పాఠశాల చైర్మన్ , గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది అభినందిస్తున్నారు. పాఠశాల సమయం తర్వాత కూడా అక్కడే ఉండి విద్యార్థులకు సబ్జెక్టుల్లో మంచి శిక్షణ ఇస్తున్నాడనే పేరు కూడా కోటేశ్వరరావు మాస్టారు కు ఉంది. ప్రతిరోజు శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలోనే స్టడీ అవర్స్ నిర్వహిస్తూ మంచి ప్రసంశలు అందుకుంటున్నాడు. విద్యార్థుల భవిష్యత్తే నా జీవనం అనే విధంగా ఒక ఉపాధ్యాయుడిగా ఆయన ప్రయాణిస్తున్నాడు. మాదినపాడు పాఠశాల మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్న కోటేశ్వరరావును గుర్తించి విద్యాశాఖ అధికారులు గత సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. దీంతో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు మండల ఎంఈఓ మల్లికార్జున శర్మ, పినాకపాణి ప్రత్యేకంగా అభినందించారు

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

శ్రీ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు - సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి - దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు - మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు - గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు - సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు - మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ - మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ - తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య - వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ - చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా - ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు - రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ - దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు - పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు - రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ - ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ - నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ - శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి - నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ - రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి - బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు - దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ - వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ - గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ - నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు - మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ - గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319
పి.ఆనంద్ - వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ - తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ - నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు - గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.